





# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 01 జూలై 2022







## జీపీఎఫ్ మళ్లింపు సాంకేతిక లోపమైతే పంచాయితీ నిధులు దారి మళ్లించడాన్ని ఏమంటారు?



★ ప్రజల కష్టార్జితం, ప్రభుత్వ ఖజానాను దోచుకుంటున్న వైసీపీని సాగనంపాలి
★ జనసేన పి.ఎ.సి. సభ్యులు శ్రీ కొణిదెల నాగబాబు

శతఘ్ని న్యూస్: ప్రభుత్వ ఉద్యోగుల జీపీఎఫ్ ఖాతాల్లో నుంచి సొమ్ములను తీసేసుకోవడాన్ని సాంకేతిక లోపం అని చెబుతున్న వైసీపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 12,918 గ్రామ పంచాయితీల ఖాతాల్లోని నిధులను ఊడ్చేయడాన్ని ఏమంటారు అని జనసేన పార్టీ పి.ఏ.సి. సభ్యులు శ్రీ కొణిదెల నాగబాబు గారు ప్రశ్నించారు. గ్రామాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం జమ చేసిన 15వ ప్రణాళిక సంఘం నిధులను మళ్లించుకోవడంపై ప్రజలకు సమాధానం చెప్పాలి అన్నారు. నెలవారీ ఆదాయంలో కొంత సొమ్మును భవిష్యత్తు అవసరాలు, పిల్లల చదువులు, గృహ నిర్మాణం, వైద్య ఖర్చులు, తదితర అవసరాల నిమిత్తం జీ.పీ.ఎఫ్. నిధిగా పొదుపు చేసుకుంటున్న ఉద్యోగుల కష్టార్జితం రూ.800 కోట్లు మళ్లించేసిన వైసీపీని సాగనంపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రాజకీయాలకు అతీతంగా పౌర సమాజం బాధిత ఉద్యోగుల పక్షాన నిలబడాల్సిన అవసరం ఉన్నదని, సగటు ప్రభుత్వ ఉద్యోగిపై ఆధారపడి ఉండే కుటుంబ సభ్యుల అవసరాలు ఒక ప్రభుత్వ ఉద్యోగి కొడుకుగా నాకు తెలుసు అన్నారు. గురువారం జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, శ్రేణులతో శ్రీ నాగబాబు గారు వివిధ అంశాలపై చర్చించారు. ఉద్యోగుల జీపీఎఫ్ నిధుల మళ్లింపు, టీటీడీ వ్యవహారాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా శ్రీ నాగబాబు గారు మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ ప్రజలపై రూ.8 లక్షల కోట్ల రుణ భారాన్ని ఈ ప్రభుత్వం మోపింది. సర్పంచుల ఖాతాల్లో చిల్లి గవ్వ లేకుండా తీసేసుకొంది. ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగుల కష్టార్జితం కుడా దోచుకునేందుకు తెగించడం ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణారాహిత్యానికి పరాకాష్ట. ఒక్క రూపాయి ఉత్పాదన గురించి ఆలోచించకుండా ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం, ప్రభుత్వ ఆస్తులను, స్థలాలను అమ్ముకోవడం, అడ్డూ అదుపూ లేకుండా పన్నులు వసూలు చేయడం, ప్రభుత్వ ఖజానాలో ప్రతీ పైసాను దారి మళ్లించడం 'జగన్ రెడ్డి గారి మార్కు పాలన'గా ప్రజలకు అర్థం అవుతోంది. రాష్ట్ర ప్రజలు ఆదమరిస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అంధకారం చేసే పరిస్థితి కనబడుతోంది. ఈ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన తరుణం వచ్చింది" అన్నారు.

*రిఫండబుల్ డిపాజిట్లు ఏం చేస్తున్నారు?

తిరుమల తిరుపతి దేవస్థానంకు వచ్చే భక్తుల వద్ద నుంచి వసతి గృహాల అద్దె కోసం వసూలు చేస్తున్న "రిఫండబుల్ డిపాజిట్"లో అద్దె జమ చేసుకోగా మిగిలిన సొమ్ము తిరిగి వారికి చెల్లించట్లేదని, అదేంటి అని అడిగిన వారిని మీ బ్యాంక్ ఖాతాకు పంపుతామని చెప్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని నాగబాబు గారు చెప్పారు. దేవుడిపై భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులు "రిఫండబుల్ డిపాజిట్" లో అద్దెపోగా తమకు రావాల్సిన సొమ్ము ఒకటి, రెండు సార్లు అడిగినా ప్రయోజనం లేకుండా పోతోందని వాపోతున్నట్లు తెలిపారు. ఈ సొమ్ములు ఏం చేస్తున్నారో టీటీడీ ఉన్నతాధికారులు సమాధానం చెప్పాలి అన్నారు.



## మహిళా కూలీల సజీవ దహనం హృదయ విదారకం






శతఘ్ని న్యూస్: శ్రీసత్యసాయి జిల్లా తాడిమర్రి దగ్గర విద్యుత్ హై టెన్షన్ వైరులు తెగిపడి అయిదుగురు మహిళా కూలీలు సజీవ దహనం అయిన ఘటన తీవ్ర ఆవేదన కలిగించిందని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ పనుల నిమిత్తం ఆటోలో వెళ్తుండగా ఆ వాహనంపై విద్యుత్ తీగలుపడి ఈ ఘోరం చోటు చేసుకొందని తెలిసింది. రెక్కల కష్టం మీద బతికే ఆ కూలీల కుటుంబాలలో చోటు చేసుకున్న హృదయ విదారకమైన ఈ విషాదం మనసుని కలచి వేసింది. ఆ కుటుంబాలకు నా తరపున, జనసేన పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి. వాతావరణం ప్రతికూలంగా ఉన్న సమయంలో అప్పుడప్పుడు విద్యుత్ వైర్లు తెగిపడడం చూస్తూనే ఉంటాం మరి వాతావరణం సాధారణంగా ఉన్న ఈ రోజున హై టెన్షన్ తీగ తెగిపడడం మానవ తప్పిదమా? నిర్వహణ లోపమా ? అనే విషయం ప్రభుత్వం ప్రజలకు చెప్పవలసి ఉంది. విద్యుత్ ఛార్జీలు పెంచడం మీద చూపించే శ్రద్ధను విద్యుత్ లైన్ల నిర్వహణపై కూడా చూపాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. అనేక ప్రాంతాల్లో విద్యుత్ స్తంబాలు ఒరిగిపోయి ఉంటున్నాయి. అలాగే జనావాసాల మీదుగా ప్రమాదకరంగా విద్యుత్ తీగలు వేలాడుతున్నా పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ నిర్లక్ష్య ఫలితమే ఈ రోజు అయిదు నిండు ప్రాణాలు పోయాయి అని గుర్తుంచుకోవాలి. తాడిమర్రి దగ్గర చోటుచేసుకున్న దుర్ఘటనపై నిపుణులతో విచారణ జరిపించాలని జనసేనాని డిమాండ్ చేశారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 01 జూలై 2022






## కర్ణాటక జనసేన సంఘం మూడవ వార్షికోత్సవం

శతఘ్ని న్యూస్: మైలారప్ప (ఎం ఎం జాగిరిధార్) జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మీద ఉన్న అభిమానంతో కర్ణాటక రాష్ట్రం జనసేన సంఘం ఏర్పాటు చేసి, గడిచిన మూడు సంవత్సరాలుగ పార్టీ ప్రతీ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాలలో పాల్గొంటూ, ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ మూడు సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా గురువారం యద్గిరి టౌన్ లో మూడవ వార్షికోత్సవ కార్యక్రమం చేయడం జరిగింది. జనసేన పార్టీ తరపున ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శివదత్ బోడపాటి, జనసేన పార్టీ తెలంగాణ యువజన విభాగం అధ్యక్షులు వంగ లక్ష్మణ్ గౌడ్, అనంతపురం జిల్లా సంయుక్త కార్యదర్శి అరికేరి జీవన్ కుమార్ లను ఘనంగా సత్కరించి మెమెంటో అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ మీద ఉన్న అభిమానంతో కర్ణాటక రాష్ట్రం జనసేన సంఘం ఏర్పాటు చేసి వారు చేస్తున సేవా కార్యక్రమాలను కొనియాడారు.

## జనసేనాని సభ నిర్వహించే ప్రాంతాలను పరిశీలిస్తున్న జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: మండపేట, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తూర్పుగోదావరి జిల్లా మండపేట నియోజకవర్గం పర్యటన సందర్భంగా మండపేటలో సభ నిర్వహించే ప్రాంతాలను జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, మండపేట ఇంచార్జ్ వేగుళ్ల లీలా కృష్ణ, జిల్లా నియోజకవర్గం ఇంచార్జులు పితాని బాలకృష్ణ, బండారు శ్రీనివాస్, శెట్టిబత్తుల రాజబాబు, పోలిశెట్టి చంద్రశేఖర్, జనసేన పార్టీ పిఏసి సభ్యులు మరియు కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ.



## మృతి చెందిన కుటుంబాలకు 50 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని జనసేన డిమాండ్



శతఘ్ని న్యూస్: ధర్మవరం నియోజకవర్గం, తాడిమర్రి మండలం చిల్లకొండాయపల్లి గ్రామ సమీపంలో గుడ్డంపల్లి గ్రామానికి చెందిన రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం ప్రయాణిస్తున్న ఆటో పై విద్యుత్ వైర్లు తగలడంతో ఆటో పూర్తిగా కాలిపోయింది, ఈ ప్రమాదంలో 6 మంది అక్కడికక్కడే చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షులు టి.సి. వరుణ్ ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం ఎలా జరిగింది అనే విషయంపై పరిశీలిస్తూ మృతుల కుటుంబాన్ని పరామర్శించి భౌతిక కాయాలను పరిశీలించి తీవ్ర ఆవేదనకు గురై మీడియా ముఖంగా మాట్లాడుతూ ఇది కచ్చితంగా ప్రభుత్వ వైఫల్యమేనంటూ మృతి చెందిన కుటుంబాలకు వెంటనే 50 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించి క్షతగాత్రులకు 10 లక్షల రూపాయలను ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక ప్రధానకార్యదర్శి భవాని రవి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వరయ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసైనికుడి పిల్లల చదువులకు వాసగిరి మణికంఠ చేయూత



**జనసేనాని పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో అనంత జిల్లా జనసేన కార్యదర్శి వాసగిరి మణికంఠ దాతృత్వం.**


**మానవత్వం... పరిమళించినవేళ...**

**అమరుడైన జనసైనికుడి పిల్లల చదువులకు పుస్తకాలు మరియు "10 వేల రూపాయిలు ఆర్థిక" సహాయం.**

శతఘ్ని న్యూస్: గుంతకల్, ఇటీవల కాలంలో అకాల మృతిచెందిన గుంతకల్ పట్టణం జనసైనికుడు కావాలి రవి కుమార్ పిల్లల చదువుకు చేయూతగా 13వ వార్డు జనసేన పార్టీ ఇన్చార్జి బండి శేఖర్ సమక్షంలో పుస్తకాల సామాగ్రి మరియు 10 వేల రూపాయల నగదు ఆర్థిక సహాయం వాసగిరి మణికంఠ అందించారు. అలాగే భవిష్యత్తులో కూడా కావాలి రవి కుమార్ కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్ చిరంజీవి యువత పాండు కుమార్ జనసైనికులు సూర్యనారాయణ, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 01 జూలై 2022


## ధర్నా చేస్తున్న గ్రామ రెవెన్యూ అసిస్టెంట్స్ లకు జనసేన మద్దతు

శతఘ్ని న్యూస్: నిర్మల్ జిల్లా భైంసాలో ఎమ్మార్వో ఆఫీస్ ముందర ధర్నా చేస్తున్న గ్రామ రెవెన్యూ అసిస్టెంట్స్(వి.ఆర్.ఏ) లకు మద్దతుగా జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకెట మహేష్ బాబు.



## గాయాలపాలైన వారిని పరామర్శించి పండ్లు పంచిన గర్భాన



శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం, సీతంపేట మండలం వజ్జాయి గూడ గ్రామంలో విషాదం జరిగి, వ్యాన్ బోల్తా పడి గిరిజనులు తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని గురువారం పాలకొండ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు ప్రభుత్వాసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ప్రభుత్వం నుంచి తగిన ఆర్థిక సహాయం అందజేయాలని ఆయన కోరారు. అలాగే చికిత్స పొందుతున్న వారికి పండ్లు అందచేయడం జరిగిందని, అలాగే హాస్పిటల్లో పరిస్థితులను రోగులను అడిగి తెలుసుకున్నామని హాస్పిటల్ సిబ్బంది వాళ్లని జాగ్రత్తగా చూసుకుంటున్నారని రోగులు చెప్పడంతో గర్భాన సత్తిబాబు హాస్పిటల్ సిబ్బందిని కలిసి అభినందించడం జరిగింది. అలాగే హాస్పిటల్లో బెడ్స్ ఇంకా ఎక్కువగా ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ, వీరఘట్టం, భామిని, సీతంపేట మండలాల జనసైనికులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పితాని

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరంనియోజకవర్గం, తాళ్ళరేవు మండలం, జీ వేమవరం గ్రామంలో మందపల్లి చంటి వెంకటలక్ష్మి దంపతుల కుమార్తె అవిల, బ్రెయిన్ క్యాన్సర్ తో మృతి చెందారు వారి కుటుంబ సభ్యులను గురువారం రాష్ట్ర పిఏసి సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గం ఇంచార్జ్ పితాని బాలకృష్ణ పరామర్శించి ₹5000, రూపాయలు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. మరియు చల్లంగి పేట గ్రామంలో డిగ్రీ వరకు చదువుకుని ఉద్యోగ అవకాశాలు లేక రోజువారి కూలిగా సెంట్రింగ్ పని చేసుకుంటూ ప్రమాదవశాత్తు గాయపడిన మేడిశెట్టి మోహన్ రాజుని పరామర్శించి డాక్టర్లు వారిని మూడు నెలల పాటు బెడ్ రెస్ట్ తీసుకోమని చెప్పడంతో వారి కుటుంబ సభ్యులకు100 కెజిల బియ్యం అందజేశారు. మరియు అదే గ్రామంలో ప్రమాదవశాత్తు గాయాలపాలైన నరాల శివని పరామర్శించి డాక్టర్ల సలహా మేరకు వారిని నెల రోజులపాటు బెడ్ రెస్ట్ తీసుకోమనడం వల్ల వారికి ₹2000 రూపాయలు 25 కేజీల బియ్యం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట మండల అధ్యక్షులు అత్తిలి బాబురావు, జీ వేమవరం గ్రామ ప్రెసిడెంట్ పుణ్యవంతులు సూరిబాబు, గూడాల నాని, విల్ల వీర, సుంకర చంద్రరావు, దూడల స్వామి, మారుతూర్తి మణికంఠ, కుందు దుర్గాప్రసాద్, గండి అనిల్, నరాల శ్రీనివాసరావు, అంకన ఆంజనేయులు, మందపల్లి సత్యనారాయణ, ఏ సూరి వరప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై జనసేన పోరుబాట 1 3వరోజు పాదయాత్ర

శతఘ్ని న్యూస్: ఏలూరు, ప్రజా సమస్యలపై జనసేన పోరుబాట 13వ రోజు పాదయాత్రలో భాగంగా ఏలూరులోని స్థానిక 30వ డివిజన్ లో వినయ్ కార్తిక్, సుధాకర్ ఆధ్వర్యంలో డి-మార్ట్ వద్ద నుండి మంచినీళ్ళతోట, మోతేవారి తోట మీదుగా అశోక్ నగర్ బ్రిడ్జి వరకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ స్థానిక డివిజన్ లో అనేక సమస్యలు ఉన్న పట్టించుకోని ప్రజాప్రతినిధులను నిలదీసే దిశగా ప్రజలు ఉండాలని మన హక్కులను కాలరాసే విధంగా ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారని ఇకనైనా సమస్యలపై దృష్టి సారించాలని లేని పక్షాన ఏలూరు నియోజకవర్గంలో ఉన్న ప్రతి డివిజన్ లోని సమస్యలు అన్నింటినీ ఒక నివేదిక తయారు చేసి పవన్ కళ్యాణ్ కి అందజేస్తామని రెడ్డి అప్పల నాయుడు హెచ్చరించారు. ఇప్పటికే మా అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూసి జనవాణి అనే కార్యక్రమాన్ని స్వయంగా ప్రజల నుండి వినతులు స్వీకరించి జూలై 3 వ తేదీ నుండి 5 ఆదివారాల పాటు రాష్ట్రంలో నలుమూలల సమస్యల వినతిపత్రాలు స్వయంగా స్వీకరించనున్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని రెడ్డి అప్పల నాయుడు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నగిరెడ్డి కాశీ నరేష్, మండల అధ్యక్షుడు వీరంకి పండు, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, స్థానిక నాయకులు తారకేష్, పవన్ కుమార్, లక్ష్మణరావు, విజయ్ కుమార్, శ్రీమన్, బాబురావు, మహేష్, శివ మరియు జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



## అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా నివాళులర్పించిన పితాని

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం, జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ తాళ్ళరేవు మండలం జీ వేమవరం గ్రామంలో బైర్రాజు ఫౌండేషన్ వారి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు 125 జయంతి సందర్భంగా వారం రోజుల ఉత్సవాలలో భాగంగా గురువారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో జీ వేమవరం గ్రామ సర్పంచ్ పుణ్యమంతుల సూరిబాబు అధ్యక్షతన జరిగిన ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి వెంట మండల అధ్యక్షులు అత్తిలి బాబురావు, గూడాల నాని, విళ్ళ వీర, సుంకర చంద్రరావు, దూడల స్వామి, మారుతూర్తి మణికంఠ, కుందు దుర్గాప్రసాద్, గండి అనిల్, నరాల శ్రీనివాసరావు, అంకన ఆంజనేయులు, మందపల్లి సత్యనారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 01 జూలై 2022





## జనసేనపై వైసీపీ మంత్రుల విషప్రచారాన్ని సహించేది లేదు



శతఘ్ని న్యూస్: గుంటూరు, జనసేన పార్టీని ఒక కులానికే పరిమితం చేసే విధంగా వైసీపీ మంత్రులు చేస్తున్న విషప్రచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, ప్రజలెవ్వరూ వైసీపీ నేతలు చెప్పేవాటిని విశ్వసించడం లేదని జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. ప్లీనరీ సమావేశాల్లో పవన్ కళ్యాణ్ పై , జనసేన పార్టీపై వైసీపీ నాయకులు అంబటి, పేర్ని నానిలు చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలకు మంచిబుద్ధి ప్రసాదించమని శ్రీనివాసరావుతోటలోని స్వతంత్ర సమరయోధులు కన్నెగంటి హనుమంతు విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ వైసీపీ నిర్వహిస్తోంది ప్లీనరీ సమావేశాలా లేక పవన్ కళ్యాణ్ ని విమర్శించటానికి ఏర్పాటు చేసుకున్న వేదికలా అని విమర్శించారు. జనసేన పార్టీ మొదటి సిద్ధాంతమే కులాలని కలిపే ఆలోచనా విధానమన్నారు. వైసీపీ నేతలు 2019 ఎన్నికల సమయంలో జనసేనపై పన్నిన కుట్రలే ఇప్పుడు కూడా అమలు చేస్తున్నారని , అయితే ప్రజలు మీ రాక్షస నిజస్వరూపాన్ని ఈ మూడేళ్ళలో గ్రహించారన్నారని దుయ్యబట్టారు. తమకు అండగా నిలిచిన ముస్లిం మైనారిటీలను, దళితులను, బీసీలను ఈ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏ విధంగా మోసం చేసిందో అందరికీ తెలిసిందే అన్నారు. వైసీపీ నేతలకు కళ్లు మూసినా, కళ్లు తెరిచినా పవన్ కల్యాణే కళ్ళముందు కదలాడుతున్నాడన్నారు. తమ అవినీతిని, ఆరాచకత్వాన్ని, అసమర్థతను ఎప్పటికప్పుడు ప్రజల ముందు పెట్టి వైసీపీని దోషిగా నిలబెడుతున్నందుకే పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజా చైతన్యంతోనే రాష్ట్రంలో రాక్షస పాలన అంతమవుతుందని, ప్రజలు జనసేన పార్టీ విధివిధానాల పట్ల సానుకూలంగా ఉన్నారని, రాబోయేది జనసేనేనని ఆళ్ళ హరి అన్నారు. జనసేన పార్టీ దళిత నాయకులు కొర్రపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ వైసీపీని భుజస్కంధాలపై మోసిన దళితులను వైసీపీ ప్రభుత్వం నిలువెల్లా దగా చేసిందని ఆరోపించారు. దళితుల అభ్యున్నతికి గత ప్రభుత్వాలు అమలుచేసిన 26 పథకాలనూ రద్దు చేసి దళితులకు వైసీపీ ప్రభుత్వం తీరని ద్రోహం చేసిందని విమర్శించారు. వైసీపీకి అండగా నిలిచి గెలిపించినందుకు దళితులపై హత్యలకు అత్యాచారాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. పవన్ కళ్యాణ్ లో బాబా సాహెబ్ అంబేద్కర్ భావజాలాన్ని గమనించే దళితులు జనసేన పార్టీలో చేరుతున్నారన్నారు. కులమతాలకతీతమైన పాలన కోసం ప్రజలు జనసేనకు పట్టం కట్టాలని కొర్రపాటి నాగేశ్వరరావు కోరారు. కార్యక్రమంలో చెన్నా పోతురాజు, కోనేటి ప్రసాద్, షర్ఫుద్దీన్, బండారు రవీంద్ర, మెహబూబ్ బాషా, దాసరి రాము, సుబ్బారావు, తోట సాంబశివరావు, శేషు, శ్రీను, కోటేశ్వరరావు, దొడ్డి కోటి, సెంట్రింగ్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీళ్ళ బోరు బాగుచేయించిన జనసేన కార్పొరేటర్

శతఘ్ని న్యూస్: గాజువాక నియోజకవర్గం 64వ వార్డు గంగవరం గ్రామం పేర్ల అమ్మోరు చాలా కాలము నుండి మంచినీళ్ళ బోరు పనిచేయుటలేదని 64వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవిందరెడ్డికి ఫిర్యాదు చేశారు. బుధవారం పేర్ల అమ్మోరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సమస్య చెప్పగానే 24 గంటల్లో పని పూర్తయింది. ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ విశాఖపట్నం జిల్లా అధికార ప్రతినిధి సిహెచ్ ముసలయ్య చేశారు. ఈ కార్యక్రమంలో ఎరిపిల్లి మెగా నూకరాజు పి.చంటి, అమ్మోరు, భూలోక తదితరులు పాల్గొన్నారు.




## పలుకుటుంబాలను పరామర్శించిన పంతం నానాజీ

శతఘ్ని న్యూస్: కరప మండలం పెదకొత్తూరు గ్రామంలోని జనసేన నాయకులు చింత వెంకట్ ఇటీవల ప్రమాదంలో గాయపడిన వారిని గురువారం పెదకొత్తూరులోని వారి ఇంటికి వెళ్లి ప్రమాదం జరిగిన వివరాలు తెలుసుకుని, కుటుంబ సభ్యులను పలకరించిన అనంతరం ఇటీవల కరప మండలం పెనుగుదురు, వేళంగి గ్రామాల్లోని కుటుంబ సభ్యులను కోల్పోయిన జనసైనకులను వారి ఇళ్ళకి వెళ్లి పరామర్శించిన జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలను కో ఎడ్యుకేషన్ కళాశాలగానే కొనసాగించాలి

శతఘ్ని న్యూస్: కొత్తగా అమలు చేస్తున్నటువంటి ప్రభుత్వ బాలికల కళాశాలలను అదనంగా ఏర్పాటు చేయాలి అన్ని ఐక్య విద్యార్థి సంఘాలు. తెలుగు యువత టి.ఎన్.ఎస్.ఎఫ్, జనసేన పార్టీ డి.హెచ్.పి.ఎస్ డిమాండ్.

సత్యసాయి జిల్లా మడకశిర మండల కేంద్రంలో ఉన్నటువంటి 50 సంవత్సరాల చరిత్ర కలిగినటువంటి ఎంతోమంది విద్యార్థులను అధికారులుగా, ఉద్యోగులుగా, రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దినటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలను కో ఎడ్యుకేషన్ కళాశాలగా కాకుండా చేయడం దౌర్భాగ్యమైనటువంటి పరిస్థితి, కొత్తగా అమలు చేస్తున్నటువంటి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కలపకుండా మడకశిర ప్రాంతంలోనే అదనంగా ఏర్పాటు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాం ఇంతకుముందే అనేకసార్లు ప్రభుత్వ అధికారులకు వినతి పత్రాల రూపంలో అధికారులకు విన్నవించిన ప్రభుత్వ అధికారులు మాత్రం దీని మీద స్పందించినటువంటి పరిస్థితి లేదు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ కళాశాలలో మొత్తం దాదాపుగా 500 మంది విద్యార్థుల వరకు చదువుకుంటున్నారు అకస్మాత్తుగా కో ఎడ్యుకేషన్ కళాశాలను తీసివేస్తూ జీవో నెంబర్ 85ను విడుదల చేయడం దారుణమైనటువంటి పరిస్థితి ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి కొత్తగా అమలు చేస్తున్నటువంటి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను మడకశిర ప్రాంతంలోని అదనంగా ఏర్పాటు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల జనసేనఆధ్వర్యంలో ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అన్ని పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేస్తు మడకశిర తహసిల్దార్ ఆనంద్ కుమార్ కి వినతి పత్రాన్ని అందించడం జరిగింది. స్పందించినటువంటి మడకశిర తహసిల్దార్ ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు ఉమేష్ నాయక్ నవీన్ హేమంత్ హరి నవీన్ ఏఐఎస్ఎఫ్ నాయకులు సాయినాథ్ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మురళి వినయ్ రంగస్వామి తెలుగు యువత బాలకృష్ణ నవీన్ జనసేన ఐటీ విభాగం కోఆర్డినేటర్ ప్రసాద్ మండల అధ్యక్షుడు టి.ఏ శివాజీ, యశ్వంత్, కళ్యాణ్, పవన్ కళ్యాణ్, రంగనాథ్, పవన్ కుమార్, నాగభూషణ, డి.హెచ్.పి.ఎస్ హనుమంతు ఎమ్మెస్ రఘు ఎస్ఎఫ్ఐ వీరేష, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

శుక్రవారం, 01 జూలై 2022





## తలవరంలో జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ

శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు నాయకత్వంలో వీరఘట్టం మండలం, తలవరం జనసేన పార్టీ నాయకులు వండాన సాయి కిరణ్ బుధవారం తలవరం గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసైనికులును ఉద్దేశించి మాట్లాడుతూ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరు తమ తల్లిదండ్రుల చేత ఓట్లు వేయించి జనసేన పార్టీ గెలుపుకు సహకరించాలని కోరడం జరిగింది.




## బోటు ప్రమాద బాధితులను పరామర్శించిన జనసేన ప్రతినిధులు



శతఘ్ని న్యూస్: చీరాల మండలం, వాడరేవులో ఇటీవల జరిగిన బోటు ప్రమాదంలో బాధితులు బోటు యజమాని వంకా దారాబాబు మరియు కళాశీలను రాష్ట్ర మత్స్యకార విభాగ కార్యదర్శి పొక్కింగారి రాజు, ప్రకాశం ఉమ్మడి జిల్లా కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పాలవలస శ్రీనివాస్, వేటపాలెం మండల ఉపాదక్ష్యుడు కర్ణ కిరణ్ తేజ్ బాధితుడిని పరామర్శించి.. ఈ సమస్యను జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ద్వారా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ స్థానిక కార్యకర్తలు బొంది రాజు, నాగరాజు పాల్గొన్నారు.

## సామాన్యుడి పక్షాన గళం విప్పడానికే జనసేన-జనవాణి

శతఘ్ని న్యూస్: కృష్ణాజిల్లా, పామర్రు నియోజవర్గం, సామాన్యుడి పక్షాన గళం విప్పడానికే జనసేన-జనవాణి, సమస్యలు నేరుగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి చెప్పుకునే అవకాశం. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు, పామర్రు నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోండి. సమస్యలు జనసేన అధ్యక్షుల వారి దృష్టికి చెప్పండి. పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకుని.. వారి పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు సామాన్యుడి పక్షాన గళం విప్పేందుకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన జనవాణి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రజానీకం, ముఖ్యంగా మన పామర్రు నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనసేన పార్టీ తరపున కోరుతున్నాం. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విజయవాడ బందరు రోడ్డులోని మాకినేని బసవపున్నయ్య భవనంలో పవన్ కళ్యాణ్ ప్రత్యక్షంగా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలపై అర్జీలు స్వీకరిస్తారు. పార్టీ ప్రతినిధులు సమస్యను స్వీకరించిన రసీదు ఇచ్చి అదే రోజు సాయంత్రానికల్లా సంబంధిత అధికారులకు సమస్య చేరవేస్తారు. మరుసటి రోజు సమస్య పరిష్కారం అయ్యేలా పార్టీ కార్యాలయం నుంచి ఫాలో అప్ చేస్తారు. రాజకీయాలకు అతీతంగా సామాన్యుడికి అండగా నిలబడేందుకే జనసేన పార్టీ అధ్యక్షుల ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సామాన్యుడికి అండగా నిలిచేందుకే జనసేన పార్టీ ఆవిర్భవించింది. ఎన్నికల్లో గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రజా సమస్యలపై పోరాటం చేసే నిఖార్సయిన నాయకుడు పవన్ కళ్యాణ్,అందుకే జనసేన పార్టీ స్థాపించిన నాటి నుంచి ఎన్నో సమస్యలు ఆయన చెంతకు వచ్చాయి. నాడు టీడీపీ ప్రభుత్వంలో ఉండీ ప్రభుత్వం తప్పు చేస్తున్నప్పుడు ఎత్తి చూపి ప్రజల పక్షాన నిలిచారు. నేడు ఇసుక సమస్య దగ్గర నుంచి అధ్వాన్నంగా మారిన రహదారుల వరకు, నేడు ఆత్మహత్య చేసుకుంటున్న కౌలు రైతుల వరకు అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉన్నారు. ఇప్పుడు ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారమే ధ్యేయంగా జనవాణి – జనసేన భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాస్తవానికి గతంలో ముఖ్యమంత్రులు వారంలో ఒక రోజు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు ఆలకించే వారు. మన ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి గాని, వారి ఆమాత్యులకు గాని, శాసనసభ్యులకు గాని అంత తీరిక లేదు. గడప గడపకు కార్యక్రమాన్ని ప్రజలు సమస్యలు చెప్పుకునే వీలు లేకుండా పోలీసులను పెట్టుకుని చేస్తున్నారు. ఇప్పుడిప్పుడే తాడేపల్లి ప్యాలెస్ నుంచి బహిరంగ సభల కోసం బయటకు వస్తున్న ముఖ్యమంత్రి వేల మంది పోలీసుల భద్రతా వలయంలో ఆ కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారు. లక్షల కోట్ల రూపాయిలు అప్పులు తెచ్చి ప్రజల ధనాన్ని వారికి పంచి పెడుతూ... ప్రభుత్వ కార్యక్రమాలను రాజకీయ వేదికగా మార్చి పవన్ కళ్యాణ్ మీద విషం కక్కుతున్నారు. అంతకన్నా దౌర్భాగ్యం ఏముంటుంది? అందుకే రాజకీయాలకు అతీతంగా.. ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారమే లక్ష్యంగా పవన్ కళ్యాణ్ జనవాణి జనసేన భరోసా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పామర్రు నియోజకవర్గం ప్రజలంతా ఆ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని సమస్యలు పవన్ కళ్యాణ్ చెంతకు తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పామర్రు మండల అధ్యక్షులు గుంపా గంగాధర్ రావు, రాపర్ల ఎంపీటీసీ సభ్యులు కూనపరెడ్డి సుబ్బారావు, కృష్ణాజిల్లా కార్యదర్శి కాకి ఝాన్సీ, పామర్రు మండల ఉపాధ్యక్షులు రాయవరపు శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శులు మంచాల అనిత, తాడిశెట్టి సంధ్య, ఏనుగు వెంకటరత్నం, మేక రామారావు, కిట్టు, సాత్విక, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.





JANASENA PARTY

గుంటూరు నగర కమిటీ వారి ఆధ్వర్యంలో అధ్యక్షులు శ్రీ నేరెళ్ల సురేష్ గారి జన్మదిన వేడుకల్లో భాగంగా ది: 1/7/22 నాడు జరుగు కార్యక్రమములు

ఉదయం

7.00 గం.లకు : పాత గుంటూరు శివాలయం నందు ప్రత్యేక పూజా కార్యక్రమం

8.30 గం.లకు : గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం

9.30 గం.లకు : సీతానగర్లోని ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమం అనంతరం ఎస్వీ రంగారావు గారి విగ్రహానికి పూలమాల వేయటం మరియు బైక్ ర్యాలీ

10.30 గం.లకు : గుంటూరు నగర కార్యాలయం నందు కేక్ కటింగ్

11.00 గం.లకు : నగర పార్టీ కార్యాలయం నందు మెగా రక్తదాన శిబిరం

11.30 గం.లకు : గుంటూరు నగర కమిటీ వారిచే చిరు సత్కారం

12.00 గం.లకు : తదుపరి విందు కలదు

కావున జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు,వీర మహిళలు, జన సైనికులు ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము

ఇట్లు

జనసేన పార్టీ గుంటూరు నగర కమిటీ



## బొబ్బిలిలో క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ

శతఘ్ని న్యూస్: బొబ్బిలి నియోజకవర్గం 31 వ వార్డు తారకరామా కాలనీలో జనసేన పార్టీ క్రియశీలక కార్యకర్త పవన్ కుమార్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ బొబ్బిలి నియోజకవర్గ ఇంచార్జ్ గిరడా అప్పలస్వామి మరియు బొబ్బిలి నాయకులు సంచాన గంగాధర్ బూడీ రాజా చేతులు మీదుగా జనసేన క్రియాశీలక కార్యకర్తలకు సభ్యత్వ కిట్ల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.







# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 01 జూలై 2022


## దాహార్తి కై నూతన మంచినీటి బోర్లు ఏర్పాటు: వైస్ ఎంపీపీ ఆనందరాజు

శతఘ్ని న్యూస్: రాజోలు: మండల పరిధి లోని చింతలపల్లి గ్రామ పరిధిలో పిప్పళ్ళ వారి మెరకలో మంచినీటి కొరతను తీర్చేందుకు గాను గురువారం నూతనంగా మంచినీటి బోరులను (హ్యాండ్ పైపులు) స్థానిక ప్రజల ప్రోత్సాహంతో మండల ప్రజా పరిషత్ నిధులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందించిన స్థానిక వైస్ ఎంపీపీ ఇంటిపల్లి ఆనందరాజు కృషికి స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలకు వైస్ ఎంపీపీ ఆనందరాజు అభినందన వ్యక్తం చేస్తూ రానున్న రోజుల్లో పలు సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిని ఎల్లవేళలా అందిస్తానని వైస్ ఎంపీపీ ఇంటిపల్లి ఆనందరాజు కృతజ్ఞతలు తెలియజేశారు.



## క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణి

శతఘ్ని న్యూస్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన కార్యకర్తల మేలు కోసం ఆలోచించి ఎంతో ప్రత్యేకంగా ప్రవేశ పెట్టిన క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమం అందులో భాగంగా శుక్రబారం క్రియాశీలక సభ్యులుగా చేరిన వారికి సువ్వడా రామారావు చేతుల మీదుగా క్రియాశీలక సభ్యత్వ కిట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనంద్, కె గోవింద, ప్రేమ్, పిన్నింటీ సురేష్, జి సురేష్, బి బుజ్జి, కె గొల్ల, అయ్యప్ప, నరేష్, ఎస్ ప్రసాద్ తదితర జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## పదవ తరగతి ఉత్తీర్ణులకి అభినందనలు తెలిపిన గంధం ఆనంద్



శతఘ్ని న్యూస్: ఉమ్మడి ఖమ్మం జిల్లా, గురువారం విడుదలైన పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందిన విద్యార్థిని, విద్యార్థులకు ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన పార్టీ విద్యార్థి విభాగ కార్యనిర్వహక సభ్యుడు గంధం ఆనంద్ హృదయపూర్వక అభినందనల శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా కొద్ది మార్కులతో ఫెయిల్ అయిన విద్యార్థినీ, విద్యార్థులు భవిష్యత్తులో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని దీవించారు. అంతే కాకుండా విద్యార్థి సమస్యల పట్ల జనసేన పార్టీ విద్యార్థి విభాగం ముందు ఉండి సమస్యల పరిష్కారం చేస్తుంది అని తెలియజేస్తున్నాను. ఓటమితో కుంగిపోవద్దు రెట్టించిన ఉత్సాహంతో ముందుకు సాగాలని ప్రతి ఒక్క విద్యార్థికి తెలియజేస్తున్నాను. అంతే కాకుండా ఫెయిల్ అయ్యామని చదువును ఆపకండి మీకు ఉన్న నాలెడ్జ్ తో మంచిగా, కృషి, పట్టుదలతో కష్టపడి చదువుకొని మంచి ఫలితాలు సాధించాలి అని కోరుతున్నానని తెలిపారు.

## పేదలకు ఇచ్చే రేషన్ బియ్యాన్ని కూడా పక్కదోవ పట్టించడం దారుణం



శతఘ్ని న్యూస్: మదనపల్లె, పేదలకు ఇచ్చే రేషన్ బియ్యాన్ని కూడా అధికారులు పక్కదోవ పట్టించడం దారుణమైన విషయం. కృష్ణా జిల్లా మొవ్వ మండలంలో ఎంఎల్ఎస్ పాయింట్ లో 1300 బస్తాల బియ్యం,విస్సన్నపేట ఎంఎల్ఎస్ పాయింట్ లో 700 బస్తాల బియ్యం రాష్ట్ర స్థాయి అధికారులు మాయం చేస్తూ వస్తున్నారు. డీలర్లతో కలిసి అధికారులు ఇలా మోసానికి పాల్పడుతున్నారు. ఈ ప్రాంతం లో ఇలా అధికారులు రేషన్ బియ్యం స్కాం చేయడం రెండవసారి కానీ ఇంతవరకు పౌర సరఫరలశాఖ నుండి అధికారుల మీద ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణం. పేదలకు ఇచ్చే బియ్యంలో కూడా మోసం చేయడాన్ని జనసేన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నానని జనసేన పార్టీ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత అన్నారు.

## ప్రమాదానికి గురైన జనసైనికుడి కుటుంబాన్ని పరామర్శించిన కొఠారు ఆదిశేషు




శతఘ్ని న్యూస్: దెందులూరు నియోజకవర్గం, తాళ్ళ గోకవరం జనసైనికుడు రుద్రపోని వెంకన్నబాబు తల్లిదండ్రులు సత్యనారాయణ, సత్యవతి లు గతవారం రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. విషయం తెలిసిన వెంటనే జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించి.. కొంత ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది. బుధవారం సత్యవతి గారు ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చారని తెలిసి రాష్ట్ర కార్యదర్శి ఘంటసాల వెంకటలక్ష్మీ, కొఠారు ఆదిశేషు జనసైనికులతో కలిసి వెళ్ళి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ.. జనసేన పార్టీ తరుపున ప్రతీ జనసైనికునికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని చెప్పారు. కొఠారు ఆదిశేషు మాట్లాడుతూ ఏ ప్రమాదం జరిగిన జనసేన పార్టీ ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

ఈ పరామర్శకు రాష్ట్ర మత్స్యకార విభాగ వైస్ ఛైర్మన్ మోరు నాగరాజు, దెందులూరు నియోజకవర్గ ఐ.టి విభాగ కో-ఆర్డినేటర్ ఏనుగు రామకృష్ణ, దెందులూరు నియోజకవర్గ జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రేమ్ కుమార్, పెద్దిశెట్టి నాని, మట్టా రంగబాబు, తిరుపతి వాసు, పరసా వెంకటధర్మతేజ, పూజారి సీతారాం, నిమ్మన రవికుమార్, కోలా నాగు, తోలం రమేష్, కోలా సాంబ తదితర జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.